

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు 8


# 15 నెలల్లో 53 ఇండ్లు ఇచ్చాం

- ఇల్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దు
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుపై మంజూరు చేస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు 21వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించమన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని దిగులు చెందవద్దని రెండో విడతలో అర్హులైన వారికి మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఎవరైనా లంచాలు అడుగుతే నా దృష్టికి తీసుకురావాలని వారి తాటతీస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

మిగతా 2లో

## డబుల్ బెడ్రూం ఇళ్లలో

# అక్రమంగా ఉంటున్న వారిని ఖాళీ చేయించండి

- ఎర్రగుట్టతో సహా ఎక్కడ అనధికారికంగా ఉన్నా ఖాళీ చేయించండి
- జడ్చర్లలో కొత్తగా 1000 ఇళ్ల నిర్మాణానికి చర్యలు
- ప్లాట్లు కోల్పోయిన పేదలకు కేటాయింపులో ప్రాధాన్యత
- డబుల్ బెడ్రూంల కోసం డబ్బులు తీసుకున్న వారి గల్లా పట్టి అడగండి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ





**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో ఎలాంటి కేటాయింపులు లేకుండా ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి వాటన్నింటినీ అర్హులైన వారికి అధికారికంగా కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ నేతలకు లక్షల రుపాయలు ఇచ్చి ఈ ఇళ్లను అక్రమంగా కొనుగోలు చేసిన వారు తాము డబ్బు ఇచ్చిన వారి గల్లాలు పట్టుకొని వాటిని తిరిగి వసూలు చేసుకోవాలని,లేదా డబ్బు వెనక్కి ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టాలని ఆయన సూచించారు. జడ్చర్ల పట్టణంలోని ఎర్రగుట్ట ప్రాంతంలో రెండు ఫేజ్ లుగా మొత్తం 560 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించగా అధికారికంగా వాటిని అర్హులైన వారికి కేటాయించకుండా ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నేతలు ఒక్కో ఇంటికి రూ. 2 లక్షలు చొప్పున అక్రమంగా వసూలు చేసి, అనర్హులను ఆ ఇళ్లలోకి పంపించారని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే జడ్చర్ల పట్టణంలో అర్హులైన పేదలు ఎంతో మంది ఉండగా వారికి కాకుండా ధనవంతులకు, ఇతర ప్రాంతాల వారికి ఎర్రగుట్ట డబుల్ బెడ్రూం ఇండ్లను బీఆర్ఎస్ నేతలు అప్పగించారని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణం లోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఈ డబుల్ బెడ్రూంల అవినీతి వ్యవహారం బయటకు వస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినా కట్టుకోవడానికి స్థలం లేక రోడ్ల పక్కన గుడిసెలు వేసుకొని బతికే పేదలు అనేక మంది ఉన్నారనన్నారు. ఇది కాకుండా ఎర్రగుట్టలో డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టడానికి తమ సొంత ప్లాట్లు కోల్పోయిన పేదలు కూడా 60 మందికి పైగా ఉన్నారని తెలిపారు. ప్లాట్లు కోల్పోయిన వారికి కూడా బీఆర్ఎస్ నేతల అవినీతి కారణంగా డబుల్ బెడ్రూం ఇళ్లు దక్కలేదని పేర్కొన్నారు. ఈ అక్రమాలను సరిదిద్దడం కోసం అధికారులు ఎర్రగుట్ట డబుల్ బెడ్రూంలలో ప్రస్తుతం ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి, అర్హులైన స్థానిక పేద కుటుంబాలకు

మిగతా 2లో

# వైద్య కళాశాలలో మౌలిక వసతులపై సమీక్ష

- మెడికల్ కళాశాల ఆకస్మిక తనిఖీ - మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** వైద్య విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని మెడికల్ కళాశాల మౌలిక వసతుల సమీక్ష, విద్యార్థుల వసతి, వసతులపై దృష్టి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష చేశారు. తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బందితో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ కళాశాల తరగతి గదులు, ప్రయోగశాలలు (ల్యాబ్‌లు), హాస్టల్ గదులు, వసతి సముదాయాలు, భోజనశాల వంటి భాగాలను పరిశీలించారు. విద్యార్థులు అవసరమైన సదుపాయా లపై ప్రిన్సిపాల్‌తో చర్చించారు, కళాశాల పరిసరాల్లోని శుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, ఇంటర్నెట్, కళాశాలలో విద్యార్థుల వసతి, భద్రత, ఆహార, చదువుకు అవసరమైన ఆధునిక ల్యాబ్ పరికరాలు, గ్రంథాలయ వసతులు వంటి అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.. కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య విద్య అనేది సమాజానికి అత్యంత కీలకమైన రంగం. విద్యార్థులు మంచి వాతావరణంలో, సమర్థవంతమైన వసతులతో చదువుకోవాలి. ప్రభుత్వ పరంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల అదనపు భవనాలు, హాస్టల్ సముదాయాల పనులు వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌కూ ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, వైద్య కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టులపై శ్రద్ధ చూపని అసమర్థత ప్రభుత్వం

- జూరాల గేట్ల పరిశీలన - మాజీ మంత్రి కే శ్రీనివాస్ గౌడ్



**అమరచింత, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టులోని క్రసర్ గేట్లను గురువారం సాయంత్రం ఐదు గంటలకు మాజీ మంత్రులు కే శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు పరిశీలించారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీ వరదనీటి చేరుకోవడంతో ప్రాజెక్టులోని తొమ్మిదవ క్రషర్ గ్రేట్‌కు సంబంధించిన ఐరన్‌రోప్ తెగిపోవడంతో ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందని పుకార్లు రావడంతో తక్షణమే టిఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జూరాల ప్రాజెక్టుకు వచ్చి గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో గతంలో 14 లక్షల మంది వలసపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను, వలస జీవులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంకే ఉందని తెలిపారు. గత పదివేల టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సాగునీటినీ అందించామని తెలిపారు. జూరాల ప్రాజెక్టులో క్రషర్ గేట్లకు ఐరన్‌రోప్‌లను మరమ్మత్తు లను చేయించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. 10 గేట్లలో ఐరన్ రోప్ లు పూర్తిగా తెగిపోయే పరిస్థితి ఉన్న ప్రభుత్వ అధికారులు

మిగతా 2లో

## అక్రమంగా ఉంటున్న వారిని ఖాళీ చేయించండి

(మొదటిపేజీ తరువాయి)

వాటిని కేటాయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ప్లాట్లు పోగొట్టుకున్న వారికి ఈ కేటాయింపుల్లో ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో రెవెన్యూ, మున్సిపాలిటీ, హౌసింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి ఆఇళ్లు ఖాళీ చేయించాలని సూచించారు. ఈ విషయాన్ని తాను జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్తానని పేర్కొన్నారు. కాగాబీఆర్ఎస్ పార్టీ నేతలకు లక్షల రుపాయలు చెల్లించి ఎర్రగుట్ట డబుల్ బెడ్రూం ఇళ్లలోకి చేరిన వారు ఆ ఇళ్లు ఖాళీ చేసి తమ డబ్బులను బీఆర్ఎస్ నేతల గల్లా పట్టి వసూలు చేసుకోవాలని, వారు డబ్బులు వెనక్కి ఇవ్వకపోతే పోలీస్ కేసులు పెట్టాలని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. కొత్తగా 1000 డబుల్ బెడ్రూం ఇళ్లు కాగా జడ్చర్ల పట్టణంలో ఇళ్లు కట్టుకోవడానికి ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించడానికి చర్యలు తీసుకుంటున్నామని, పట్టణంలో కొత్తగా దాదాపు 1000 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించడానికి అవకాశం ఉందని త్వరలోనే దీనికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. దీనితో పాటుగా పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించడానికి కూడా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

## 15 నెలల్లో 53 ఇండ్లు ఇచ్చాం

(మొదటిపేజీ తరువాయి)

ఏ ఒక్క గ్రామాల్లోనైనా నిర్మించారా అంటూ సభకు వచ్చిన వారిని అడిగారు. ఈ ప్రజా ప్రభుత్వం గ్రామాల్లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ఐదు లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. మండలంలో 503 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని వాటిలో 392 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్ లను అందజేశామన్నారు. గృహ నిర్మాణ పీడీ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో బాగుందని ఈ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టామని ఆయన తెలిపారు .అనంతరం మండల కేంద్రంలోని చాకలి సుగుణమ్మ, చింతకాయల బాలమ్మ లకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, విండో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి ,పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ మురళీకృష్ణ, నాయకులు వట్టెం శివకుమార్, ఎస్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దేవరకద్ర మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గంజి బాలరాజ్ ,వజీర్ బాబు, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ప్రతాప్ వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులపై శ్రద్ధ చూపని ఆ సమర్ధత ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

గానీ, ప్రజాప్రతినిధుల గాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతులకు ప్రాజెక్టుల నుంచి సాగునీటిని అందించడంలో ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి లేదని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందించుటకు ప్రాజెక్టుల దగ్గరకు మా ప్రజా ప్రతినిధులు వెళ్లి ప్రాజెక్టుల గేట్ల ద్వారా విడుదల చేశామని తెలిపారు. జూరాల ప్రాజెక్టులోని క్రసర్ గేట్లకు సంబంధించిన రోప్ లను తక్షణమే మరమ్మత్తు చేయకుంటే రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూర్, దేవరకద్ర, మక్తల్, జడ్చర్ల మండలాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన రజనీసాయిచంద్



**అమరచింత, మేజర్ న్యూస్:** దివంగత అమరుడు సాయిచంద్ యొక్క రెండవ వర్ధంతి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో ఈనెల 29న విగ్రహావిష్కరణ,సాయిచంద్ యాదిలో సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గురువారం అమరచింత మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ రజనీ సాయిచంద్ తిరిగారు. ఆరోజు ఉదయం నుంచి రాత్రి దాకా పట్టణంలోని అన్ని వార్డులలో తిరుగుతూ సాయి చందు యాదిలో సభకు అధిక సంఖ్యలో అభిమానులు, ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. అమరచింత పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు రజిని పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, బాలరాజు, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం నరేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, నాయకులు నాగభూషణం గౌడ్, రమేష్, షంషీర్, తదితరులు పాల్గొన్నారు.

# వీడిన సర్వేర్ తేజేశ్వర్ హత్యకేసు

**- 8 మంది నిందితులు అరెస్ట్**
**- కారు, 2- ఎరుకలి కొడవళ్ళు, కత్తి, 1,20,000 రూపాయలు నగదు స్వాధీనం**
**- 10 మొబైల్ ఫోన్లు జిపిఎస్ ట్రాకర్ స్వాధీనం**







గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంచలనంగా మారిన గద్వాల సర్వేయర్ హత్య కేసు విచారణ ముగిసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించారు. హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన బ్యాంకు మేనేజర్ తిరుమలరావుకు కర్నూల్‌కు చెందిన ఇదే బ్యాంకులో స్వీపర్ గా పనిచేస్తున్న సుజాతతో అక్రమ సంబంధం ఉండేదని, ఆ తర్వాత సుజాత కూతురు ఐశ్వర్యతో కూడా వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వస్తున్న సందర్భంలో ఐశ్వర్యకు గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో పెళ్లి ఫిక్స్ అయ్యింది. దీంతో చేజేశ్వర్ ను చంపేందుకు పెళ్లి నిశ్చయం జరిగినప్పటి నుంచి స్కెచ్ వేశాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు. తేజేశ్వర్ ను ఎలాగైనా హతమారిస్తే ఐశ్వర్యతో తన వివాహేతర సంబంధం కొనసాగించ వచ్చునని బ్యాంకు మేనేజర్ తిరుమల్ రావు ప్లాన్ వేసుకున్నాడు. ఈ క్రమంలో ఐశ్వర్యకు పెళ్లి అయిన నెలకి తన భర్తను హతమార్చడానికి ప్లాన్ వేసింది. దీంతో బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్య ఇద్దరు కలిసి జీవించాలని సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తేజేశ్వర్ ను హతమార్చేందుకు తనవద్దకు బ్యాంకు లోన్ కోసం వచ్చిన వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు. అనంతరం తేజేశ్వర్ పైదాడి చేసేందుకు సుఫారీ గ్యాంగ్ ప్రయత్నించినప్పటికీ కుదరకపోవడంతో పొలం సర్వే చేయాలని తేజేశ్వర్‌ను ఒక కారులో తీసుకొని వెళుతున్న సందర్భంలో డ్రైవర్ పక్కన కూర్చున్న తేజశ్వర్ ను వెనక సీట్లో కూర్చున్న వ్యక్తులు కతిత్తో దాడి చేసి చంపారు. అనంతరం రక్తపు మరకలు అంటుకున్న తమ బట్టలు విప్పేసి కాలువలో పడేశారు. ప్లాన్ ప్రకారం ముందుగానే తెచ్చుకున్న కొత్త బట్టలు వేసుకున్నారు. తేజేశ్వర్ ను హతమార్చిన తర్వాత లడక్ ట్రిప్ వెళ్లేందుకు ఇద్దరు ప్లాన్ వేసుకున్నారని, ప్రస్తుతం బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఐశ్వర్యతో పాటు సుఫారి గ్యాంగ్ సభ్యులతో కలిసి మొత్తం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. అలాగే హత్యకు ఉపయోగించిన కారు, కొడవళ్ళు 2, కత్తి, 10 మొబైల్స్, జిపిఎస్ పరికరంతో పాటు 1,20,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులను మహబూబ్‌నగర్ జైలుకు తరలించినట్లు ఎస్పీ టి.శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ శివాజీ చరిత్ర తెలుసుకోవాలి

**- పేరపల్లలో చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ సింగ్**





విగ్రహా ధాత రాజకుమార్ రెడ్డి భీష్మ రాజ్ పౌండిషాన్ అధినేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్, నందు నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేటజిల్లా పేరపళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణకు గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ గురువారం సాయంత్రం 8 గంటలకు ప్రత్యేక ఆహ్వానితులగా హాజరైయ్యారు విగ్రహా ఆవిష్కంణ సభను ఉద్దేశించి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ యువత శివాజీ ఆశయాలు కొనసాగించాలని ఆయన గురించి తెలుసుకోవాలని రాజసింగ్ పిలుపునిచ్చారు నారాయణపేట జిల్లాలోని పేరపల్లి గ్రామంలో శివాజీ విగ్రహం ఆవిష్కారించుక్కోవడం అభినందనీయ మన్నారు హిందువుగా పుట్టి హిందువుగా పెరుగుతున్నం కాబట్టి శివాజీ గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయలన్నారు విద్యార్థులకు శివాజీ భగత్ సింగ్ గురించి చెప్పడం లేదని వారి చరిత్ర వివరించాలని సూచించారు చిన్నతనంలోని శివాజీ గోరక్షణ చేశారని ప్రతి ఒక్క హిందువు గో సేవ వాటి రక్షణ కూడా చేయాలన్నారు చత్రపతి శివాజీ 300కు పైగా యుద్ధాలు కూడా చేయడం జరిగిందన్నారు పూర్వకాలంలో అఫ్జల్ ఖాన్ అనే అనేక హిందూ దేవాలయాలను పూలకొట్టడం జరిగిందన్నారు అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మట్టుబెట్టి హిందూ దేవాలయాలనీ కాపాడడం జరిగిందన్నారు. చిన్నపిల్లలకి శివాజీ భగత్‌సింగ్ రాజగుర్ సుఖాదేవ్ ల చరిత్ర చెప్పాలన్నారు కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యాయాదవ్ బీజీపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజితో పాటు బిజెపి పెద్దలు అదేవిధంగాగ్రామ యువకులు పెద్దలు అందరూ పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ పేరపల్ల గ్రామంలో యువత ఐకమత్యంగా కలిసి కట్టుగా చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయ మన్నారు అదేవిధంగా హిందూ ధర్మ రక్షణతోనే దేశ రక్షణ సాధ్యమని, ఈ విషయంలో ఛత్రపతి శివాజీ మహరా జ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదం లేదు : ఎస్ఈ ఖాజా జుబేర్ అహ్మద్

**- తెగిపోయిన 9వ నెంబర్ గేట్ రూప్ బలహీనముగా 12 16 గేట్ల రూప్స్**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదం లేదని ప్రాజెక్టు ఎస్ ఈ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే మరమ్మతులు జరుగుతున్నాయని 62 గేట్లు ఉన్నాయి. 8 గేట్లకి టెండర్ పిలిచాము. ఎంతో నైపుణ్యం ఉన్నవారికి మాత్రమే ఈటెండర్ అవకాశం ఇస్తాము కాబట్టి వాళ్లు మేనెలలోనే మరమ్మతులు స్టార్ట్ చేశారు. 8 గేట్లు మాత్రమే మరమ్మతులు చేయవలసి ఉండగా నాలుగు గేట్లు మరమ్మత్తులు పూర్తి చేశాము. మిగిలిన నాలుగు గేట్లు మరమ్మతులు చేయవలసి ఉన్నాయి. ముందుగా వరద ప్రవాహం రావడంతో మరమ్మత్తులకు ఆలస్యం అయినది. ఆ నాలుగు గేట్ల ద్వారా ఎటువంటి ప్రమాదం లేదు. ఇప్పుడు ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తుంది ఇది పెద్ద సమస్య కాదు. 10 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా కూడా ప్రాజెక్టుకు ఎటువంటి సమస్య లేదు. ప్రాజెక్టు మొత్తం 62 గేట్లు కాగా మిగిలిన 58గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతాము. తొమ్మిదవ నెంబర్ గేట్ రూప్ లూస్ గా ఉన్నది. బలహీనంగా 12,16, 22 గేట్ల రూప్పు 24, 26,30,50, నెంబర్ల గేట్ల రూప్పును కొద్దిరోజుల క్రితమే మరమ్మత్తు చేసాము. అవసరమైతే ఆ నాలుగు గేట్లు అది కూడా ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసాము. అందులో ఎటువంటి సందేహం లేదు లోతట్టు ప్రాంతాలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కాబట్టి ప్రజలెవరు అధర్యపడవద్దండి అని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# పెద్ద చెరువు తూములను రిపేర్ చేయండి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు తూములను రీపేర్ చెయ్యాలని పెద్ద చెరువు ఆయకట్టు రైతులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ కి వినతిపత్రం అందజేసి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద చెరువు ఆయకట్టు కింద 500 ఎకరాలు భూమి ఉందని ముందుగా వర్షాలు పడడం వల్ల చెరువు నిండడం వల్ల పెద్ద చెరువు తూములు సరిగా లేక చెరువులో నీళ్లన్నీ వృధాగా పోతున్నాయని ఇంకా ఎక్కువ వర్షం పడి చెరువు అలుగు పారితే తూముల రిపేరు చేయడానికి రాదు. అని అలాగే వదిలిపెడితే పెద్ద చెరువు ఆయకట్ట రైతులు నార్లు పోసుకోక నాటు వేసుకోక నష్టపోతారు.అని ఇరిగేషన్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూములు రిపేర్ చేయాలని కోరారు. పెద్ద చెరువు ఆయకట్టు రైతులు మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రవి రాంరెడ్డి, రఘు, అనిల్, అంజి, చింతల్ రాము పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా : ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హామీ ఇచ్చారు పౌర సరఫరాల్లో భాగంగా నిత్యావసర వస్తువుల పంపిణీలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజల ఆహార భద్రతకు వారధిగా పనిచేస్తున్న డీలర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు కడుపు నిండా ఆహారం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీని రేషన్ డీలర్లు సక్రమంగా నిర్వహించాలని కోరారు సమావేశంలో ఆర్డీవో మాధవి , మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ నాగర్కర్నూల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఖాదర్, నాయకులు గోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి అనంతరెడ్డి, నాగేశ్వరరావు, రాంప్రసాద్ నాయకులు కార్యకర్తలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 16వ వార్డు హనుమాన్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, పుస్తకాల రాహుల్, పాండురంగ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, ప్రవీణ్, రేష్మ బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, రామకృష్ణ ఉన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



**గండీడ్ మేజర్ న్యూస్:** రుసంపల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు రెండు జతల దుస్తులను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నరోత్తం రెడ్డి గారు అమెరికాలో ఉద్యోగం చేస్తూ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన సహాయం చేస్తూ గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** జినుకుంట కనకాల మైసమ్మ సమీపంలోని %దీవీ= % ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టానంతరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు %ం% అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు రావడం జరుగుతుంది. కాబట్టి ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు అభిమానులు మండల ప్రజా ప్రతినిధులు హాజరు కాగలరని మరియు ఎమ్మెల్యే గారు గ్రామాల వారిగా అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టానంతరెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేడమోని భాస్కర్,యూత్ నాయకులు శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా కాంగ్రెస్ పార్టీ ఎత్తులు

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల కోసం రైతు భరోసా ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ ఆరోపించారు గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా 4 విడతలుగా ఎగ్గొట్టి స్థానిక ఎన్నికల ముందు రైతు భరోసా ఇచ్చిందని అన్నారు రైతులను ముంచినందుకు రైతు సంబరాలు చేసుకోవాలని అని ప్రశ్నించారు రాష్ట్రంలో సగం మంది రైతులు రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికి రాష్ట్రంలో అనేక కారణాల చేత కోర్టు కేసులు నిషేధిత జాబితా భూములు హరిజన గిరిజన కులాలకు చెందిన నిరుపేద రైతులకు రైతు భరోసా ఎగనామం పెట్టిందని ఆయన ఆరోపించారు యాసంగి సీజన్లో రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు రెండు లక్షల రూపాయలు చేయలేక మొక్కుబడిగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్న నైజం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హై డ్రామా చేస్తుందని గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదని అన్నారు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం అంతకుముందు టిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ తండా జంప్లతాండలను సందర్శించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు తిరుపతి యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎండి మతిన్ మన్యం నాయక్ ఆర్ వెంకటయ్య నాను నాయక్ నారాయణరావు వడ్డే గోపాల్ రవి డి నాగరాజు గోపాల్ నాయక్ జాంగిర్ మోగులాల్ తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి భవిష్యత్తును చిత్తూ చేసుకోవద్దు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్








**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సిగరెట్ కానీ మత్తు పదార్థాలు కానీ ఒక్కసారి తాగి చూద్దాం ఎలా ఉంటుందో అని ప్రయత్నం చేస్తారని అదే ఒక అలవాటుగా మారి మత్తుకు బానిసగా మారి తన జీవితంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేసినవారవుతారని హెచ్చరిం చారు. అందుకు ఆ ఒక్కసారి కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని దాని వల్ల ఆరోగ్యం పాడై ఆసుపత్రి పాలవడంతో పాటు దొరికినప్పుడు జైలు పాలు కాక తప్పదన్నారు. వనపర్తి యువత చాలా మంచివారని ఇప్పటి వరకు ఎంతో మంది యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకుం టున్నారన్నారు. ఇకముందు కూడా యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు లేదా రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల మన శరీరం అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు అవుతామని, ఆసపత్రితో పాటు జైలు పాలవుతామన్నారు. అందువల్ల యువత ఎట్టి పరిస్థితుల్లోను మాదక ద్రవ్యాలను తీసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలను వనపర్తి జిల్లాలో అడుగుపెట్టనీయకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినా లేదా ఎవరివద్దనైనా కనిపించిన చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మాదకద్రవ్యాలను వాడమని, ఎక్కడైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇస్తామని యువత చేస్తా ప్రమాణం చేయించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు డిఎస్పి వెంకటేశ్వరరావు జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డి.ఈ.ఓ అబ్దుల్ ఘని, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలు జీవన నాశనానికి దారితీస్తాయి, విద్యార్థులు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్, జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లు అన్నారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా గురువారం, జెడ్. పి. హెచ్. ఎస్. బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణం నాగర్ కర్నూల్ నుండి ప్రారంభించి గవర్నమెంట్ హాస్పిటల్, అంబేద్కర్ కూడలి వరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ.డి.రమాకాంత్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి.నసీం సుల్తానా, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్, మాట్లాడుతూ, %ాా%ప్రపంచంలోనే భారతదేశంలో అత్యధికంగా యువత ఉన్నారని యువత మాదకద్రవ్యాల అలవాటు పడితే దేశం నాశనం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగాపేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ,%ాా%.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో గత వారం నుండి మాదకద్రవ్యాల వ్యతిరేకతకు జిల్లాలో అనే కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా ఉన్న కళాశాలలో పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీసులకు సమాచారం అందిస్తే జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవు తుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకి వచ్చి, ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డి.ఎస్.పి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ, వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు

**- ట్రాన్స్ఫార్మర్లకు కంచే, ఆన్ఆఫ్‌లు ఏర్పాటు చేయలేదు**

**- గ్రామస్తులు ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోని అధికారులు**

**- అంధకారంలో సాలార్ నగర్ గ్రామం**



**గండీడ్ మేజర్‌న్యూస్:** సాగర్ నగర్ గ్రామంలో గత వారం రోజుల నుండి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడిం దని గ్రామస్తులు తెలిపారు. ఎన్నిసా ర్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన స్పందిస్తాలేరని ఆవేదన తెలిపారు. గ్రామం లో రెండు స్థలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫా ర్మర్లు ఏర్పాటు చేశారని, ఏ ట్రాన్స్ఫార్మర్‌కు ఆన్, ఆఫ్‌లు గాని కంచె గాని ఏర్పాటు చేయ లేదని రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళల్లో వర్షాకాలం ఉన్నందున గాలి, వానవ చ్చిందంటే చాలు గ్రామం అంధకారంలోనే ఉండాలని, అధికా రులకు ఎన్నిసా ర్లు విన్నవించుకున్నా పట్టించుకోవ డంలేదని ప్రాణాలు పోతేగాని స్పందిస్తారా అనిగ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్‌కు ఆన్, ఆఫ్ లేనందు వలన గ్రామంలో చిన్నచిన్న విద్యుత్ సమస్య ఏర్పడితే లైన్ మెన్‌కి ఫోన్ చేసి ఎల్సి తీసుకోవాల్సి వస్తుందని సమస్యలను ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఈరోజు రేపు అంటూ మాట దాటవేస్తున్నారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ డా. స్వరాజ్య లక్ష్మి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నాగర్ కర్నూల్ డివిజన్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ డా. %ఖ. ఎ%. స్వరాజ్య లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ డా. స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ప్రత్యేక కంటి చికిత్స శిబిరంలో 122 మందిని పరీక్షించగా 46 మందికి కంటిపోర, క్యాటరక్ట్ ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో ప్రత్యేకఅంబులెన్స్ ద్వారా ఏనుగొండలోని లయన్ రామిరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 122 రోగులకు ప్రత్యేకంగా సాధారణ మరియు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో కంటి దృష్టి సమస్య, కంటిపోర ఉన్నట్లు గుర్తించి ప్రత్యేకంగా వారిని లయన్ రాంరెడ్డి ఏనుగొండ ఆసుపత్రికి అంబులెన్స్ లో పంపినట్లు తెలిపారు. అందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి ,నల్లని అద్దాలు,మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ. డా. వెంకట్ దాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్, ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ, , డి.వి.ఎల్.ఎమ్. కుమార్, ఆర్ .శ్రీను, సురేష్ , ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థు లకు నాసరుల్ల బాద్ గ్రామానికి చెందిన ఉండేకోటి మహేష్ అనే వ్యక్తి ఉచితంగా బ్యాగులను అందజేసినట్లు మండల పరిషత్ నాసరుల్ల బాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతప్ప తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత బ్యాగులు అందించినటువంటి మహేష్ నీ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయాలు వెలకట్టలేనివని అన్నారు. అదే విధంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తమ తోడ్పాటు అందించాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ ను ఉచితంగా ప్రతిరోజు ఇస్తున్న హరీష్ నీ కూడా అభినందించారు. కార్యక్రమంలో స్థానికఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారుతి నారాయణ, చర్లపల్లి హెడ్మాస్టర్ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్ర ఘనం.. అభివృద్ధి శూన్యం







**గుండుమాల్ మేజర్ న్యూస్:** 16 వందల సంవత్సరాల చరిత్ర 210 ఎకరాల మన్యం భక్తులకు కనీస సౌకర్యాలు లేని వైనం ఇది గుండుమాల్ దేవర్ బాలాజీ ఆలయ ధీన స్థితీ చెప్పుకోవడానికి ఘనమైన చరిత్ర ఉంది కానీ అభివృద్ధి ఎక్కడా కనిపించదు దేవుడికి భక్తులు ఉన్నారు కనిస సౌకర్యలైనా తాగునీరు నిలువు నీడ లేని వైనం ఉదయం సాయంత్రం హారతులు ఇవ్వడానికి పూజారి ఉన్నాడు కానీ జీతభత్యాలు లేక జీవనం అగమ్యగో చరమైన దీన స్థితి ఆలయం గుండుమాల్ మండల కేంద్ర శివారు ప్రాంతంలో ఎత్తైన కొండపై కొలువై ఉన్న శ్రీ దేవల్ బాలాజీ (శ్రీలక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి) ఆలయందేవల్ బాలాజీ ఆలయానికి 16 వందల సంవత్సరాల చరిత్ర ఉందని గ్రామస్థులతో పాటు ఆలయ పూజారి శ్రవణ్ కుమార్ చెబుతున్నారు తమ వంశస్తులే నిత్యం స్వామివారికి ఉదయం సాయంత్రం పూజలు నిర్వహిస్తూ వస్తున్నారని రోజుపదుల సంఖ్యలో భక్తులు వస్తుంటారని పండుగ సమయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటుందని ఈ ఆలయానికి గుండుమాల్ నుండి కాకుండా పరిసర గ్రామాలైన కొమ్మూర్ విరారం పెద్దాపూర్ మల్లాపూర్ పగిడియాల్ మరియు పొరుగు మండల గ్రామాల నుండి భక్తులు వస్తుంటారు దసరా పండుగకు నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తులు గ్రామస్థులు వైభవంగా నిర్వహిస్తారు తొమ్మిది రాత్రులు సప్తపది భజనలు చేస్తారు చివరిరోజున స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం కనుల పండుగగా నిర్వహిస్తారు. **సౌకర్యాలు శూన్యం:** ఆలయం వద్ద కనీస సౌకర్యాలైనా త్రాగునీరు మారుడొడ్లు విశ్రాంతి గదులు భక్తులు నిలబడడానికి నిడలేక ఇబ్బందులు పడుతున్నారు దేవుడి పేరున దాదాపు 210 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి గ్రామస్థులు దేవుడి మాన్యంలో వ్యవసాయం చేసుకుంటున్నారు వీరు ఇచ్చిన కౌలుతోనే మెంటినెన్స్ లాక్కొస్తున్నామని పూజారి శ్రవణ్ కుమార్ చెపుతున్నారు దేవాలయానికి పాలక కమిటీ ఏర్పాటు చేసి ఘనమైన చరిత్ర ఉన్న దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని పూజారి మరియు గ్రామస్తులు కోరుతున్నారు. నిధులు మంజూరు కావాలి : దేవల్ బాలాజీ ఆలయం 1973 సం:లో దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ అయినది అతి పురాతనమైన ఈ ఆలయం క్రింద 210ఎకరాల మన్యం ఉంది కౌలు కింద రైతులు ముందు 16 వేయిల రూపాయల నుండి 30 వేయిల రూపాయలు తర్వాత నేను ఎండోమెంట్ చైర్మన్ అయిన తరువాత 72 వేయిలు ఇస్తున్నారు వారు ఇచ్చే కౌలు రూపాయలు ఆలయ ఖర్చులు సరిపోతున్నవి స్థానిక నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఆలయానికి నిధులు మంజూరు చేయిస్తే అభివృద్ధి చేసుకోవచ్చు రాజేందర్ రెడ్డి దేవాదాయ చైర్మన్.

## ఆకట్టుకున్న ఎస్వీఎస్ మెడికల్ కళాశాల విద్యార్థుల నాటిక






**పాలమూరు మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్వీఎస్ ఆసుపత్రి మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకున్నది. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారు శారీరక, మానసిక ఆరోగ్య పరంగా ఎదుర్కొనే సమస్యలు, వైద్య చికిత్సల ద్వారా నయం చేసే విధానాన్ని కళ్ళకు కట్టినట్టు వివరించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ కేజేరెడ్డి మాట్లాడుతూ యుక్తవయస్సులోని పిల్లలు, యువత చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం ఉందని, పరిసరాలు, చెడు స్నేహాల ప్రభావంతో వ్యసనాల బారిన పడతారని తెలిపారు. వ్యసనాలకు గురైన వారు నేరస్తులు కాదని,వ్యాధి గ్రస్తులు కాదని చికిత్సల ద్వారా, అవగాహన కల్పించడం ద్వారా మామూలు స్థాయికి తీసుకురవచ్చన్నారు. కుటుంబంపై, సమాజంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపే గంజాయి సేవనం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ఆసుపత్రి ప్రెసిడెంట్ డైరెక్టర్ కె రామ్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కేపీ జోషి, ప్రొఫెసర్ అశోక్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెంకట రాహుల్ కుమార్, భార్గవ స్వరాజ్, సీనియర్ రెసిడెంట్ వినీల్ కుమార్, పీజీ విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యార్థులు, సైకియాట్రి విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కాంప్లెక్స్ అధికారి



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను గురువారం కాంప్లెక్స్ అధికారి గణేష్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బడిబాటలో నమోదైన విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ అధికారి మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. అదేవిధంగా ఏఐ పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ, ఏఎక్సెల్ తరగతులను ఆయన పరిశీలించారు. ఆన్లైన్ పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. 86 మంది విద్యార్థులు బడిలో జాయిన్ అయిన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో అదనంగా 3 గురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. వారికి ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేసిన్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని దానికి తోడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు సలహాలు కాంప్లెక్స్ అధికారి సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది కాంప్లెక్స్ అధికారి కి శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్, ఉపాధ్యాయులు రవి కుమార్, అస్మా నిషాత్, జ్యోతి,పద్మావతమ్మ, వాలంటీర్ శివలీల, శిరీష,పీఈటి సోఫీ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- మండల విద్యాధికారి పి. మురళీకృష్ణ**



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారని మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అన్నారు గురువారం మండల పరిధిలోని పెద్ద వడ్డేమాన్ చిన్న వడ్డేమాన్ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ విద్యను విద్యార్థుల కు బోధించారు విద్యార్థులను బ్లాక్ బోర్డుపై వ్రాసిన అక్షరములను ఒక్కొక్కటిగా చదివించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య అర్థమయ్యే విధంగా బోధించాలని ఆయన సూచించారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి నాణ్యత విద్యను ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుందని ఆయన తెలిపారు వడ్డేమాన్ పాఠశాలలో హెచ్ఎం తన కుమారుని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించడం జరిగింది తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలకు గురికాకండి



అమరచింత, మేజర్ న్యూస్: మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు గురికాకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాములు, ఉపాధ్యాయ బృందం వేనాచారి, అగ్రిప్ప, చంద్రశేఖర్, అనురాధ, సునీత, వైడూర్యమ్మ పాల్గొన్నారు.

## పిఎస్ విద్యార్థులకు బ్యాగులు వితరణ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వనపర్తి టౌన్ %ూాజశీజ్ఞుూ% సహకారంతో దాదాపు నూరు మంది విద్యార్థులకు బ్యాగులను వితరణ చేశారు పిఎస్ చాకల్పల్లి పిఎస్ గోపాలపేట విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్ గోపాల్పేట కాంప్లెక్స్ హెచ్ఎం రాందేవ్ రెడ్డి వనపర్తి టౌన్%ూాజశీజ్ఞుూ% అధ్యక్షులు కలకొండ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎల్ రవికుమార్ కోశాధికారి సంబు రమణ జనరల్ సెక్రెటరీ సంబు వెంకటేశ్వర్లు వనపర్తి జిల్లా కోశాధికారి పివీఎస్ ఎన్ ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు %ూాజశీజ్ఞుూ% కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్మార్ట్ టీవీ వితరణ



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గోలపల్లి గ్రామప్రాథమిక పాఠశాలకు ముంబైకి చెందిన వ్యాపారవేత్త వెంకటేష్ పూజారి రూ. 20 వేలు విలువైన స్మార్ట్ టీవీని గురువారం విరాళంగా ఇచ్చారు. ఈటీవీని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్‌కు అందజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యురాలు చంద్రకళ మాట్లాడుతూ బడి ఈడు విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు.అనంతరం మధ్యాహ్న భోజన తనిఖీ చేశారు. అలాగే టీవీ విరాళం అందించిన వెంకటేష్ పూజారిని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం స్మార్ట్ టీవీని అందించిన వెంకటేష్ పూజారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఇందిర పాల్గొన్నారు.

## రానున్న ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థులు సత్తా చాటాలి

### - మార్కెట్ చైర్మన్ ప్రశాంత్



**మదనాపురం మేజర్‌న్యూస్:** మనపురం మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన తిరుమలయ్య పల్లి గ్రామ నాయకుల సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యుల సమక్షంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పల్లెపాగ ప్రశాంత్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకో వాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపికయిన విద్యార్థులు

### - అభినందించిన మండల విద్యాశాఖాధికారి ఎస్ కృష్ణా రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 11 న హనుమకొండ లో నిర్వహించిన రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపిక లో భాగంగా జడ్ పీ ఎచ్ ఎస్ మొగల్ మడ్క పాఠశాలకు చెందిన ఎం అశ్విని అథ్లెటిక్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ హాస్టల్ కు ఎంపికవ డం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు %డ% ఎం ఈ ఓ ఎస్ కృష్ణారెడ్డి ఎంపికైన విద్యార్థిని అశ్విని పీడీ బీరప్పను శాలువా కప్పి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల పట్ల కూడా శ్రద్ధ వహించి ఆడాలని.. తద్వారా శారీరకంగా దృఢంగా అవుతారు మనస్సు,ఆలోచన మెరుగవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు..?

- కాంగ్రెస్ ప్రభుత్వమే దేశానికి. తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష...!
- రాహుల్ గాంధీ నేతృత్వంలో బీసీ కుల గణన చేయడం ఒక సాహసోపేత నిర్ణయం
- ఉనికి కోల్పోతున్నామనే కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నేతల విమర్శలు
- తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లోనే రూ : 9 వేల కోట్లు రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం
- విలేకరుల సమావేశంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ డా : రఘు ప్రసాద్ మాజీ జెడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన ఎజెండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంత కావడం ఖాయమని పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. గురువారం పెద్దమందడి మండల కాంగ్రెస్ నేతలు వెల్టూరు లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ డా : రఘు ప్రసాద్. మాజీ జెడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ నేతలకు వెన్నులో వణుకు పుడుతుందని తమకు ఎక్కడ పుట్టగతులు ఉండవు అన్న ఆలోచనతో ఆ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిరోజు విమర్శలు గుప్పిస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. భారతదేశానికి తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వమే శ్రీరామరక్ష అని వారు గుర్తు చేశారు దేశానికి స్వాతంత్రం తెచ్చినప్పటి నుండి మొదలు కంటే తెలంగాణ ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కిందని వారు అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయిందని ప్రతి రోజు ఏదో ఒక రకమైన ఆందోళన చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు క్షమించరని వారిని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డుగానీ డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపన పోలేదన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులకు కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా చరిత్రలో నిలిచిందని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అవినీతిలో రికార్డు కు ఎక్కిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించి ఇంట్లో కూర్చోబెట్టిన వారికి బుద్ధి రాలేదని కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ ఊచలు లెక్క పెట్టడం ఖాయమని ఫోన్ టాపింగ్ అంతా సిగ్గుమాలిన చర్య ఇంకోటి లేదని వారు కేటీఆర్ ను బియ్యబట్టారు. రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తే పుట్టగతులు ఉండవు అని వారు బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు . ప్రజా పాలనలో భాగంగా పెద్దమందడి మండలానికి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి 394 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని. విడతలవారీగా ఇందిర ఇండ్లను నిర్మించుకున్న లబ్ధిదారులకు డబ్బులు చెల్లించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు గుర్తు చేశారు. విలేకర్ల సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి బాబు రెడ్డి సర్పంచులు రమేష్ యాదవ్. రాధాకృష్ణ. చింతకాయల వెంకటేష్. మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు విట్ట వెంకటేశ్వర్ రెడ్డి అమ్మపల్లి బాలు. శ్రీశైలం యాదవ్ రాఘవేందర్ రవి యాదవ్ టైలర్ రవి గోపాల్ నాయక్ వడ్డే శేఖర్. రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

- ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాచాలమాట్లాడుతూ వనపర్తిని నకిలీవిత్తన రహిత జిల్లాగా చేసేలా అధికారు లు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే పరమావధి గా అధికారులు అంకితభావంతో కృషి చేయాలన్నా రు. వానాకా లం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతుల కు అందు బాటులో ఉండేలా వ్యవసాయ శాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరిం చాలని కోరారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట లోకి అమ్మకానికి వచ్చిన అన్ని రకాల విత్తనాలను నిరోధించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుది ట్టమైన చర్యలు చేపట్టా లని, నకిలీ విత్తనాల తయా రీదారులు, విక్రే తలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకో వాల న్నారు. అలాగే గ డువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్ర యించే వాటిని, ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపితే.. వారిపైనా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ దుకా ణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తన విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు .నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, నిషేధిత విత్తనాల నిల్వ, సరఫరా కేంద్రాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, నకిలీ విత్తనాల కేసులతో సంబంధం ఉన్న పాత నేరస్థులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని కోరారు. బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రాములు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తప్పవు

- బోర్డులు మార్చి స్కూల్ నడిపితే సీజ్ చేస్తాం
- డీఈవో రమేష్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తప్పవని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్విఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, పాఠశాలలో విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారూ అనే విషయంపై విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల్లో ఏ విధంగా ప్రతిభ ఉందో కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు, గణిత శాస్త్రంలోని కొన్ని ప్రశ్నలకు పదవ తరగతి గణిత శాస్త్రం చెప్పే పాఠశాల ప్రిన్సిపల్ ఏ సమాధానం చెప్పకపోవడంతో డిఇఓ మందలించారు, ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులచే సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశాకే ఫీజులు పెంచాలని ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచితే చర్యలు తప్పవని డీఈవో హెచ్చరించారు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నిబంధనలకు లోనై విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీఈవో పేర్కొన్నారు, కొన్ని పాఠశాలలు బోర్డులు మార్చి నడిపిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని రెండు మూడు రోజుల్లో పర్మిషన్ లో ఉన్న బోర్డు కంటే అదనంగా ఏ పేరు పెట్టుకున్న పాఠశాలను సీజ్ చేస్తామని డీఈవో రమేష్ కుమార్ హెచ్చరించారు, ఏ ప్రైవేటు పాఠశాల పైన ఫిర్యాదులు వచ్చిన చర్యలు కఠినంగా ఉంటాయని డీఈఓ రమేష్ కుమార్ పాఠశాలల యజమాన్యం కు హెచ్చరించారు, జీవో నెంబర్ వన్ లో ఉన్న నిబంధనలు తప్పక పాటించాలని డీఈవో రమేష్ కుమార్ సూచించారు, ఆయన వెంట ఎంఈఓ శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

## పశువైద్య కేంద్రానికి సుస్తి - ఆందోళనలో పశుపోషకులు




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని కొల్లూరు ప్రాథమిక పశువైద్య కేంద్రానికి సుస్తి చేసింది,గత 3రోజులుగా,వేసిన తాళం తీసిన దాఖలాలు లేవు,మూగజీవాల వైద్యానికి వచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ముఖ్యంగా వానాకాలంలో పశువులకు జబ్బవాపు, గుండెవాపు, గొంతువాపుతో పాటు ఇతర రకాల వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి.పశువైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులు,పశు పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై మండల పశు వైద్యాధికారినీ డాక్టర్ దివ్యభారతిని వివరణ కోరగా కొల్లూరులో విధులు నిర్వహిస్తున్న ఓఎస్ (ఆఫీస్‌సబార్డినేట్) క్యాంపులో ఉన్నాడని,నేటి(శుక్రవారం) నుంచి అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఫోటో జర్నలిస్టు ఆంజనేయులు పరామర్శించిన వనపర్తి జిల్లా జర్నలిస్టులు



**వనపర్తి టౌన్ మెజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ఆంధ్రప్రభ దినపత్రిక ఫోటో జర్నలిస్టు కటికల ఆంజనేయులు తండ్రికె చిన్న బిసన్న గురువారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన బిసన్న మృతి చెందిన వార్తను తెలుసుకున్న వనపర్తి జిల్లా జర్నలిస్టులు పెబ్బేరులో ఆంజనేయులు ఇంటికి వెళ్లి తండ్రి చిన్న బిసన్న మృతదేహం దగ్గర పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి జర్నలిస్టు ఆంజనేయులును ప్రమర్శించారు కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ నాయకులు బలేమోని రమేష్ కొండన్న యాదవ్ లక్ష్మణ్ దినేష్ యాదిరెడ్డి ఖలీల్ తరుణ్. గోపాల్ చారి తదితరులు ఉన్నారు.

## 29 న వీరశైవ లింగ బలిజ కులస్తుల సర్వసభ్య సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్:** ఈ నెల 29 న పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షుడు వజ్రలింగం, ప్రధాన కార్యదర్శి ఆవిటి శంకర్ లింగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10-30 గంటలకు స్థానిక తువ్వగుట్ట పై నున్న బసవ భవన్ లో జరిగే ఇట్టి సమావేశానికి పట్టణ అధ్యక్షుడు పోకల శివుడు అధ్యక్షత వహిస్తారని, ఆర్థిక నివేదిక,కార్యవర్గ ఎన్నికలు,తదితర అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. కావున సభ్యులు హాజరై తమ సలహాలు,సూచనలు ఇవ్వగలరని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యాభివృద్ధికి చేయూత ఆదర్శనీయం ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల ,మేజర్ న్యూస్:** వెనకబాటుతనానికి చదువుకోక పోవడమే కారణమని దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి చేయూత నివ్వడం ఆదర్శనీయమని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం లింగాలకు చెందిన మల్లీ ప్రమీల లింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదేవిధంగా అంగన్వాడి చిన్నారులకు నోటు బుక్స్, పలకలు, పెన్నులు, వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల చక్కని జీవితానికి పునాది ప్రాథమిక విద్య అని చిన్నారుల ఉన్నతికి దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రాజ్ కుమార్ తన జన్మదినం ప్రభుత్వ పాఠశాలలో జరుపుకుంటూ చిన్నారులు చదువులో రాణించే విధంగా తోడ్పాటు అందించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత సన్మార్గంలో పయనిస్తూ సామాజిక సేవలో ముందుండాలని సూచించారు. పిల్లల ఉన్నతికి తల్లిదండ్రుల కృషి అవసరమని అన్నారు. ఇంటి పరిసరాలు చదువుకునేందుకు వీలుగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రభుత్వం, దాతలు విద్యాభివృద్ధికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని అన్నారు. విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లి రాజ్ కుమార్ మిత్రులు కంప సాయి కుమార్, శంకర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశభవిష్యత్తు - కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని జయప్రకాష్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నిషేధ దినోత్సవం నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, మద్యం వల్ల కలిగే నష్టల పై అవగహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి ఎక్స్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత చిన్న వయస్సు లోనే మత్తు పదార్థాలు, మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు, ఈ కార్యక్రమంలో అబ్కారీ ఎస్ఐ వివేక్ సేవా బృందం ఆద్యక్షుడు శివ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా, సుధాకర్ ,సేవా బృందం సభ్యులు హర్షిత్, లక్ష్మి నరసింహ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్ములనలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి యన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలని యన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని బాలుర పాఠశాల యన్ సీసీ యూనిట్ ఆధ్వర్యంలో 2 కే రన్ నిర్వహించిన అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యన్ సీసీ యువకులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి యస్ ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా మక్తల్ యస్ ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ కొకైన్ లాంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి యాంటీ డ్రగ్ సోల్జర్ గా సెల్ఫీ ఫోటోలు తీసుకోవడం జరిగింది. అనంతరం పోలీసులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ గా విద్యార్థులు సెల్ఫీ ఫోటోలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మక్తల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుడు బాధ్యత - ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత లో అవగాహన కలిగించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో మహిళా,శిశు సంక్షేమ శాఖ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,పోలీస్ శాఖ లు స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 ర్యాలీని స్టేడియం గ్రౌండ్ వద్ద ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,ఎస్.పి.డి.జానకి లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి. వేంకటేశ్వర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఇందిర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,డి.పి.అర్.ఓ శ్రీనివాస్,ఎల్.డి.ఎం.భాస్కర్,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ.ఎం. ఓ డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నటరాజ్,సీనియర్ సిటిజన్ ఫోరం నుండి నాగభూషణం,జగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని దేవరకద్ర నియోజకవర్గ సమన్వయకర్తలు దొమ్మాటి సాంబయ్య గజ్జి భాస్కర్ లు అన్నారు. గురువారం అడ్డాకుల మండల కేంద్రంలోని మాంగల్య బాంకెట్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల (విస్తృత స్థాయి) సమావేశానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సందర్భంగా మాట్లాడారు. త్వరలో గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు పూర్తి చేయాలని అన్ని కమిటీలలోని ఒక్కొక్క పదవికి కనీసం 4 దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరు కష్టపడి పనిచేయాలని,ఎన్నికల్లో పోటీచేసే ఆశావహుల పేర్లు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల గ్రామ మండల జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు పంచలేదని అన్నపై తమ్ముడు దాడి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఉమ్మడిగా ఉంటున్న ఇల్లును పంచలేదని అన్నా,వదినలపై తమ్ముడు దాడి చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన కోస్గి వెంకట్రాములుకు 4గురుతమ్ముళ్లు,చెల్లి కలదు,పెద్ద తమ్ముడు నరసింహులు ఇల్లు పంచాలని తరచూ గొడవ పడుతుండేవాడు,అందుకు వెంకట్రాములు చిన్న తమ్ముడు అగు రమేష్ పెళ్లి తర్వాత పంచుతానని చెప్పిన వినకుండా,ఈ నెల 20వ,తేదీన ఉదయం కోస్గి నర్సింలు,అన్న వెంకట్ రాములు,వదిన పద్మములనుపైన దాడి చేశాడని,కోస్గి పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు ఎస్సై ఎస్ఎం. నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు పై శ్రద్ధ వహించాలని ఎస్సై ఎస్ఎం. నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా, వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని ముడుమాల్ హై స్కూల్ లో ఎస్సై అధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, ఉపాధ్యాయు బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు మాదకద్రవ్యాల నిర్మూలన- గంజాయి రహిత ప్రాంతానికై కృషి చేయాలి



**లింగాల మేజర్ న్యూస్:** విద్యార్థి, యువతకు పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత ప్రాంతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని లింగాల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. కేజీబీవీ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేశారు. నల్లమల రాగం ఛానల్లో డ్రగ్స్ గురించి పాటలు విడుదల చేసిన స్థానిక కళాకారులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ,ఎంఈఓ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పానుగంటి వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ బీరం బుచ్చిరెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని పెద్దూరుగ్రామానికి చెందిన పానుగంటి వెంకటయ్య అనారోగ్యంతో రెండు సంవత్సరాలుగా బాధపడుతూ గురువారం అకాల మరణం చెంది నాడు ఆయన మృతదేవాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరం బుచ్చిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేసి భర్వాస కల్పించారు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు టెంపుల్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నిరంజన్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ లింగమయ్య వడ్ల బాలస్వామి తిరుపతిరెడ్డి నిరంజన్ గుబ్బల చంద్రయ్య పానుగంటి సాయిలు గ్రామ నాయకులు సందర్శించి సానుభూతి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని రంగారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతు మేకల నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఆవు కట్టివేసిన తాడు తెంపుకొని మేత కోసం వెళ్లి ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించిందని, ఆవులని పెంచుకొని వాటినే జీవనాధారం చేసుకుని బ్రతుకుతున్నామని, ఆవు విలువ 70 వేల రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందజేయాలని రైతు నాగయ్య కోరారు.

### వరుణ దేవుని కోసం శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు ప్రార్థనలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ శ్రీ సాయి ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు గురువారం పాఠశాల ఆవరణలో వరుణ దేవుని కోసం ప్రార్థనలు చేశారు ప్రస్తుతం పత్తి,పెసర ,కంది మొలకలకు వర్షం కావాలి అంటూ విద్యార్థులు పాట రూపంలోఎంతో చక్కగా పాడడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహ ,హెచ్ ఎం బాలప్ప ఉపాధ్య బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ రహిత 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కేటాయించాలి

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనార్టీ రహిత బీసీల రిజర్వేషన్లను 42%కు అమలు చేయాలనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలఎన్నికల గురించి హైకోర్టు విధించిన గడువును అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వారికి ఇవ్వాల్సిన 42 శాతం రిజర్వేషన్ల పట్ల మరో నాటకానికి తీరలేపిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా బీసీలకు అనుకూలంగా లేదు కుల గణ ను అడ్డుపెట్టుకొని 62 శాతం ఉండాల్సిన బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించి అందులో కూడా ముస్లిం మైనార్టీలను కలుపుకొని కులగణన లెక్కలు తేల్చినప్పుడు నిజమైన బీసీలకు అవకాశాలు పెరుగుతాయా తగ్గుతాయా అన్న విషయాన్ని కూడా గ్రహించలేని స్థితిలో మన రాష్ట్ర బీసీలు లేరన్న సంగతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తుంచుకోవాలనారు 9 వ షెడ్యూల్ గురించి కేంద్రం పై నెపం నెట్టడానికి కేవలం తీర్మానం చేసి పైకి పంపితే సరిపోదు దానికి అనుగుణమైన చర్యలు ఏమాత్రం తీసుకోకుండా అసెంబ్లీలో హడావుడి జాతర చేసిన కాంగ్రెస్ ఆరోజు భారతీయ జనతా పార్టీ శాసనసభ లో లేవదీసిన అభ్యంతరాలను పక్కకు నెట్టి ఈరోజు మళ్లీ కేంద్రంపై బిజెపి చిత్తశుద్ధిపై అనుమానాలు రేకెత్తించడం ఎంత మాత్రం సబబు కాదనీ ఆయన మండిపడ్డారు బీసీలలో మతపరమైన రిజిస్ట్రేషన్లు రాజ్యాంగ విరుద్ధమని తెలిసినప్పటికీ ఆ తీర్మానం పంపితే అవి అమలుకు నోచుకోవాలని తెలిసినప్పటికీ కాంగ్రెస్ నాటకాలు ఆడిన విషయం బీసీలందరికీ తెలుసన్నారు.

## క్యాష్ రివార్డ్‌తో ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తేజేశ్వర్ హత్య కేసును అతి తక్కువ సమయంలో ఛేదించడంలో ప్రతిభ చూపిన గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీనివాస్, గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, రూరల్ ఎస్సై శ్రీకాంత్, ధరూర్ ఎస్సై కొండా శ్రీ హరి, మల్దకల్ ఎస్సై నందికర్, గట్టు ఎస్సై మల్లేష్, ఐటి సెల్ ఎస్సై సుకూర్, పి.ఎస్సైలు స్వాతి, తేజేశ్విని, సిబ్బంది చంద్రయ్య పిసి-8221, రాజు యాదవ్ పిసి-3111, రామకృష్ణ,పిసి-2204, కిరణ్ కుమార్,పిసి-383,వీరేశ్ పిసి-2553 రవి కుమార్ పీసీ-1030, కార్తీక్ పిసి-3125లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు,ఐపీస్ క్యాష్ రివార్డ్ తో ప్రత్యేకంగా అభినందించారు.

## సాయిచంద్ యాదిలో సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు

### - ఈనెల 29న సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ సాధన ఉద్యమకారుడు, కళాకారుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ అమరుడు సాయిచంద్ యొక్క రెండవ వర్ధంతి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో ఈ నెల 29న విగ్రహావిష్కరణ జరుగుచున్నది. అందులో భాగంగా గురువారం బిఆర్ఎస్ మాజీ మంత్రులు కే. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ రజని సాయిచంద్ లు సభా స్థలాన్ని, విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కే శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ సాయిచంద్ యాదిలో సందర్భంగా అమరచింతలో జరుగుతున్న సభకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్బి రాజేందర్ సింగ్, టిఆర్ఎస్ ఆత్మకూర్, అమరచింత మండలాల అధ్యక్షులు రమేష్ ముదిరాజు, రవి కుమార్ యాదవ్, ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం నరేష్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, నాయకులు నాగభూషణంగౌడ్, అమరచింత, ఆత్మకూర్, చిన్న చింతకుంట, మక్తల్ మండలాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో చేరిక ప్రదానోపాధ్యాయురాలు : ఎన్ అరుణ అందరికీ ఆదర్శం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మొగల్మడక లో ఎస్ జి టి ఉపాధ్యాయురాలైన ఎన్ అరుణ తాను బోధిస్తున్న పాఠశాల లోనే తన కుమారుడైన దాదాపూర్ శ్రీహాన్ రెడ్డి తండ్రి దాదాపూర్ విష్ణువర్ధన్ రెడ్డి ని ప్రభుత్వ పాఠశాల లో 1వ తరగతి లో జాయిన్ చేసి అందరికీ మార్గదర్శి గా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నే శిక్షణ,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని...మంచి నాణ్యతతో కూడిన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలందరు నమ్మకం పెంచుకోవాలని, మీ పిల్లలందరినీ కూడా చేర్పించండని నాణ్యతతో కూడిన విద్యను అందజేస్తామని తెలిపారు.అదేవిధంగా ఎం ఈ ఓ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందిచేవిధంగా పర్యవేక్షణ చేస్తూ మండలంలోని ఉపాధ్యాయులందరిని ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణా రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తన కుమారుడిని చేర్పించినందుకు ప్రధానోపాధ్యాయురాలు అరుణ ని అభినందించారు. ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులకు మార్గదర్శణమని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్, పంచాయతీ సెక్రటరీ రాఘవ కృష్ణ,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ జట్టు స్థానం సంపాదించిన, గద్వాల్ బాలిక.



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా, ఐజ మండలం, మేడికొండ గ్రామానికి చెందిన, ఈ శిరీష, తండ్రి జలపతి వెంకటేష్ గౌడ్, శోభన్ అండర్ 18 ఇయర్స్, ఒకటవ, బాల బాలికల, జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్, ఉత్తరకాండ ,రాష్ట్రం, హరిద్వారాలో, ఈ నెల,28-జూలై 1, న జరిగే టోర్నమెంట్ కు, బాలికల విభాగంలో, ఈ శిరీష గౌడ్ స్థానం సంపాదించింది. ఈనెల హైదరాబాదులో, జరిగిన, జూన్,11 నుండి 24 వరకు నిర్వహించినా కబడ్డీ అకాడమీలో, చక్కని ప్రతిభ కనబరిచి, జాతీయ కబడ్డీ స్థానంలో సంపాదించింది. శిరీషను, ప్రోత్సహించిన, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్, అధ్యక్ష ,కార్యదర్శులు , తల్లిదండ్రుల,ప్రోత్సాహం వలన, ఈ స్థానం సంపాదించానని, శిరీష తెలిపింది. శిరీష ను బంధువులు, గ్రామస్తులు హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా మండలం లోని రైతులకు 100% సబ్సిడీపై విత్తనాల పంపిణి.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం లోని రైతువేదికలో కంది విత్తనాలు పి.ఆర్.జి 176 ఎల్ ఆర్ జి 52,ఎల్ ఆర్ జి 105 రకాల కంది విత్తన మినీ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఆహార ఉత్పాదకతను పెంచడం పంటల దిగుబడి మెరుగుపరచడం ఆహార భద్రతను సాధించటం ముఖ్య లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది. మండలానికి చెందిన పలు గ్రామాల రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మండల వ్యవసాయ అధికారి మనుచందర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, శరణ్ నాయక్ ఏఈవో లు అజయ్, జ్యోతి, నరేష్ రైతులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్‌బి ఎంట్రెన్స్ టెస్ట్‌లో సత్తా చాటిన రవితేజ



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** ఎల్ ఎల్ బి మూడేళ్ల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో చిన్న చింతకుంట మండల కేంద్రము లోనీ ఎస్సి కాలనీ కి చెందిన ఎస్. శేఖర్. ఎస్. సువర్ణ దంపతుల కుమారుడు ఎస్.రవితేజ 44 మార్కులతో 13 వేల ర్యాంక్ సాధించాడు. గత 2018 సంవత్సరం లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో హాస్టల్ లో ఉంటూ 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరై రోడ్డు దాటుతున్న క్రమంలో యాక్సిడెంట్ గురై ఎడమ మోకాలు విరిగింది.తలకు తీవ్ర గాయమైన ...బాధను భరిస్తూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ స్ట్రెచర్ పైవెళ్లి మిగిలిన పరీక్షలు రాసి ఉత్తీర్ణుడైనాడు.అదే క్రమంలో వైకల్యాన్ని లెక్క చేయకుండా ఇంటర్ ఉత్తీర్ణుడైనాడు. ఆ తరువాత డిగ్రీ పూర్తి చేశాడు ప్రస్తుతం లా సెట్ ఎంట్రన్స్ టెస్ట్ లో క్వాలిఫై అయ్యాడు. విద్య పట్ల తనకున్న ఆసక్తిని చూసి పలువురు అభినందించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎక్సైజ్ సూపర్ డెంట్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను నూతనంగా వచ్చిన ఎక్సైజ్ సూపర్డెంట్ ఏం సుధాకర్ ఎస్పీకి పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీనూతనంగా వచ్చిన ఎక్సైజ్ సూపర్డెంట్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్సైజ్ సూపర్డెంట్ తో పాటు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**గండీడ్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును గురువారం జిన్నారం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు కుర్వ హన్మంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆశి రెడ్డి, తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ కాజప్ప,బాలయ్య,శేఖర్, పకీరయ్య, అంజిలయ్య, రాం చంద్రయ్య,జైపాల్ రెడ్డి, కావాలి కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి వసతుల అభివృద్ధికి చర్యలు

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల అదనపు గదులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించి కార్పొరేట్ స్థాయిలో సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు పాఠశాల విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు విద్యాబోధన సక్రమంగా విద్యార్థులకు చేరే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎంలు హెచ్ఎంలు, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ కౌన్సిలర్లు గౌరీశంకర్, ఖాదర్ రఫీ, ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: కలెక్టర్ విజయేందిర



**గండీడ్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. గురువారం సల్కార్ పేట్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక పాఠశాలలో 1,2,3 వ తరగతి గదులలో విద్యార్థుల బోధనను పరిశీలించారు. ఎటువంటి ఫిర్యాదులు రానివ్వ వద్దని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంగన్వాడిని తనిఖీ చేసి అంగన్వాడీలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల ఆహారాన్ని పరిశీలించి ఆహారంలో నాణ్యత లేకపోవడం, మెనూ ప్రకారం గుడ్డు పెట్టకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు, గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం గుడ్లు సక్రమంగా అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. వెజిటేబుల్ కర్రీ నీళ్ల లాగా ఉండడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జునరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి

### - లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం 12 గేట్లును ఎత్తి దిగువకు నీటి విడుదల



**ధరూర్ మేజర్ న్యూస్ :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ప్రవాహము భారీగా పెరుగుతూ వస్తుంది ఎగువ కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు చేరుతున్నది. బుధవారం సాయంత్రానికి 98,000 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం వచ్చి చేరిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 12 గేట్ల ద్వారా73,998 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. అదే విధంగా విద్యుత్ ఉత్పత్తి కోసం 27,461 క్యూసెక్కుల నీటిని, బీమా లెఫ్ట్ వన్ ద్వారా 650 క్యూసెక్కుల నీటిని, కోయిల్ సాగర్ లెఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 550 క్యూసెక్కుల నీటిని కుడి కాలువ ద్వారా 290 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు ద్వారా 150 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,03,307 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటి మట్టం పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా 7,389 టీఎంసీల నీటిని నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# కలిసి పోరాడుదాం.. జర్నలిస్టుల ఇండ్ల సమస్యల పై ఐక్య పోరాటం

- ఏకతాటిపై కొచ్చిన పాలమూరు జర్నలిస్టులు
- సంపూర్ణ మద్దతు పలికిన ప్రెస్ క్లబ్
- పాత్రికేయుల జోలికొస్తే ఖబర్దార్
- ప్రజాపాలన అంటే ఇదేనా...?




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్ జిల్లా కేంద్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో ముఖ్యమైన ఇండ్ల సమస్య సాధనకు ఐక్య పోరాటమే సమంజసమని జర్నలిస్టులు ముక్తకంఠంతో తెలిపారు. అర్హులైన జర్నలిస్టుల కోసం ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గత మూడు రోజులుగా టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్ష శిబిరానికి నాలుగో రోజైనా గురువారం ప్రధాన పత్రికల బ్యూరోలు టీవీ ఛానల్ల బ్యూరోలు, సోషల్ మీడియా జర్నలిస్టులు, సంఘీభావం తెలిపారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా దీక్షా శిబిరానికి చేరుకొని సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజు జరిగిన దీక్ష కార్యక్రమంలో పలువురు ప్రజాసంఘాల నాయకులతో పాటు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ప్రధాన పత్రికలైన సాక్షి బ్యూరో ఇంచార్జ్ కిషోర్ గౌడ్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, సూర్య దినపత్రిక బ్యూరో ఇన్చార్జ్ వరంగల్ శివకుమార్, వెలుగు బ్యూరో ఇన్చార్జ్ అక్కల ధరణి, ఉర్దూ మీడియా ప్రతినిధులు అహద్ షాబుద్దీన్, జాఫర్ లు పాల్గొన్నారు. ఇప్పటికే కేటాయించిన ఇండ్ల విషయంలో కానీ ,ఇండ్లు రాని జర్నలిస్ట్‌ల విషయంలో కానీ మానవతా కోణంలో పాలకులు అధికారులు ఆలోచించాలని సూచించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో జర్నలిస్టుల ఆందోళన సరైందే అన్నారు. అందరం ఒకటిగా కలిసికట్టుగా ఉందాం సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందాం. ఇందుకు ప్రెస్ క్లబ్ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యదర్శి నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న ఫెడరేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై నుండి చేపట్టబోయే అనేక కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ తరఫున మేము ముందుంటామని వాగ్దానం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై ఇదివరకే అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు. వారు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయడం వల్లే దీక్షలకు వ్రానుకున్నామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని కొందరు కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ వద్ద చర్చలకు తీసుకుపోయారని తెలిపారు. అయితే మూడు ప్రధాన అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆమె నిబంధనలు రూల్స్ రూల్స్ అంటూ 360 డిగ్రీ రీ ఎంక్వయిరీ పేరిట ఆలస్యం చేయడంతో దీక్షలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు అందరూ ఏకతాటిపై ఉండాలని ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కూడా మాకు మద్దతు తెలపడం సంతోషం అన్నారు. ఈ ఒక్క రోజుతోనే కాకుండా భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యలపై జరగబోయే కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ అండగా ఉండాలని వాకిట అశోక్ కుమార్ కోరారు. బీసీ జెఏసి నాయకులు మైత్రి యాదయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఒకరి ఒకరు ఆరోపణలు చేసుకోకుండా ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా ఇండ్ల సమస్యల విషయంలో పాలకులపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కారం జరిగేలా కృషి చేద్దామన్నారు. ఎవరికి ఎలాంటి అన్యాయం జరగకుండా జర్నలిస్టుల అంతా ఏకతాటి పైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొహమ్మద్ రఫీ, ఉమామహే శ్వరరావు, కార్యదర్శి గోపాల్, జర్నలిస్టు ప్రతినిధులు పసుపుల శ్రీనివాస్, కటిక రవీందర్, జక్కా గోపాల్, ఎస్ నైన్ సీఈవో గోపాలకృష్ణ , పల్లె మౌని యాదయ్య, రామకృష్ణ, అరగిద్ద అనిల్ కుమార్. బాలు , కాడం రాఘవేందర్, దిలీప్ కుమార్, రామ్ కొండ , మోహన్ దాస్, భాస్కరాచారి, సతీష్ కుమార్, రవి, రవీందర్ గౌడ్, సత్య ప్రకాష్ , ఎటుకాడి ప్రభాకర్ ఉర్దూ జర్నలిస్టు కూడా ప్రతినిధులు .ప్రజా సంఘాల నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, రాము, మాల చైతన్య సంఘం మూలె కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సమాజానికి నష్టం : ఎస్పీ జానకి




**పాలమూరు మేజర్ న్యూస్:** మాదకద్ర ఇయ్యాల దుర్వినియోగం సమాజానికి తీవ్ర నష్టమని ఎస్పి. డి జానకి ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని జెపిఎన్సిఈ కళాశాల ప్రాంగణంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. “మాదక ద్రవ్యాల బానిసత్వం వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజపరంగా ఎన్నో విధాల నాశనం చేస్తుందని, యువత దీనికి దూరంగా ఉండాలని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాదకద్రవ్యాల ప్రభావం వల్ల బలైపోయిన జీవితాలను వీడియోల ద్వారా శోచనీయ స్థితిని ప్రదర్శించారు. కార్యక్రమంలో జేపీఎన్ సీఈ కళాశాల చైర్మన్ రవికుమార్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖాధికారి శ్రీమతి జెరీనా, డీఎస్పీ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్, రూరల్ సీఐ గాంధీ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత అవగాహన ర్యాలీ

### - కలెక్టర్ బి.యం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల కృష్ణవేణి చౌరస్తా నుండి మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రారంభించారు. డ్రగ్స్ అవగాహన ర్యాలీని పాత బస్టాండ్ వరకు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, డి.యం.హెచ్.ఓ సిద్ధప్ప, డి.ఎస్.పి. మొగులయ్య ఎక్సైజ్, పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ, వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350